ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 24 మార్చి , 2025 | పేజీలు :08

## ఘనంగా భగత్ సింగ్ 94వ వర్థంతి




**ప్రజాపక్షం / హుజురాబాద్:** హుజురాబాద్ పట్టణ కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్థంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరంఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి ప్రాణాలను అర్పించిన మహానీయులు భగత్ సింగ్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో యువత నడుచుకుని, ఆయన ఆశించిన నవ భారతావనీ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. దేవం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్‌కు భారత రత్న బిరుదునివ్వడంతో పాటు హైదరాబాద్‌లోని ట్యాంకు బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, రాంపెల్లి రోహిత్, నాయకులు వంశీ, రాజు, మణి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం



* మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే
* యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు
* ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి
* పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారికి చదువు,ఉద్యోగాలలో పురోగతిని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే నని, రానున్న రోజుల్లో యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం రోజున పవిత్ర రంజాన్ పురస్కరించుకొని స్థానిక ఎంబీ గార్డెన్లో ముస్లిం సోదరులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, నేను వచ్చినప్పటినుండి పెద్దపల్లి పట్టణంలో ముస్లింల షాదీ ఖానా అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని, ఇప్పటివరకు ముస్లింల స్మశాన వాటికకు రాఘువాపూర్ సమీపంలో రెండు ఎకరాల స్థలం కేటాయించి దాని అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందని, పేద ముస్లిం సోదరుల కోసం యువ వికాసం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ముస్లిం మత పెద్దలు, యువత పాల్గొన్నారు.

## వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు
# పరిహారం చెల్లించాలి

* సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**జిల్లాలో వడగళ్ల వానకు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 50వేల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుభాష్ నగర్ సిపిఐ జిల్లా కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తీపిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టెడన్నం పెట్టే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఎరువులకు క్రిమి సంహారక మందులకు అప్పులు చేసి పంటలను పండిస్తే కనీసం మద్దతు ధర లేకపోవడం విచారకరం అన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు పండించిన పంటల ధరలను అదానీ అంబానీలకు తాకట్టుపెట్టే విధంగా వ్యవహరిస్తుందని, రైతు చట్టాలు రైతులకు ఉరి తాళ్లుగా మారే ప్రమాదం బిజెపి తీసుకొస్తుందని విమర్శించారు. రైతు పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ చెప్పినట్టుగా రైతు పెట్టుబడి పైన 50శాతాన్ని పెంచి కొనుగోలు చేయడం మూలంగా రైతు అప్పుల్లో కూరుకుపోకుండా ఆత్మహత్యలు లేకుండా వలసలు లేకుండా ఉంటుందని డాక్టర్ స్వామినాథన్ చెప్పారు. కానీ పాలకులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకపోవడం మూలంగానే రైతుపెట్టిన పెట్టుబడులకు అప్పులకు అప్పులై అప్పులు తీర్చలేని పరిస్థితిలో రైతాంగం ఆత్మహత్య చేసుకుంటున్న విషయాన్ని మన కళ్లముందే కనిపిస్తున్నాయని అన్నారు. పాలకులు అధికారంలోకి వచ్చేటప్పటికి అనేక మాటలు చెబుతున్నప్పటికి ఆచరణలో అమలు కావడం లేదన్నారు. రైతుబంధు, రైతు భీమా రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. వడగళ్ల మూలంగా నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లిస్తూ ఎరువులు క్రిమిసంహారక మందులు సబ్సిడిలో ఇస్తూ రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని చెప్పడానికి ఇదొక నిదర్శనం సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మంద సుధర్శన్, శ్రీనివాస రెడ్డి, బాలరాజు, రామ్ రెడ్డి, సత్తిరెడ్డి, బాలకిషన్, జంగయ్య, ఆనంద్, రాములు, బుచ్చిరెడ్డి, సిద్దారెడ్డి, బాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశలోనే రోడ్డు నిబంధనలపై అవగాహన

**ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్, ఆటోమేటిక్ డ్రైవింగ్ లైసెన్స్ స్టేషన్ల ఏర్పాటు**

**రాష్ట్ర రవాణా, బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




మెయిన్‌లో

# కెటిఆర్ కరీంనగర్ సభలో అపశృతి

* బైక్ ఢీకొనడంతో మహిళా
* కానిస్టేబుల్‌కు గాయాలు
* ఆసుపత్రిలో పరామర్శించిన సిపి గౌస్ ఆలం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**కరీంనగర్‌లో బిఆర్ఎస్ నేత కెటిఆర్ సభలో అపశృతి చోటు చేసుకుంది. సభ ప్రారంభానికి ముందు బిఆర్ఎస్ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌కు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు బుల్లెట్‌తో ర్యాలీలో బీభత్సం సృష్టించాడు. బుల్లెట్ బైకునే రేస్ చేస్తూ జనంపైకి దూసుకెళ్లాడు. ఈ ఘటనలో అక్కడే విధులు నిర్వహిస్తున్న పద్మజ అనే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌పై ఎక్కించాడు. దీంతో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడడంతో పాటు ఆమె కాలు విరిగింది. దీంతో అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది శ్రీకాంత్‌ను పట్టుకుని బుల్లెట్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్ పద్మజను నగరంలోని రెనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా కానిస్టేబుల్‌ను కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వల్ప గాయమైందని త్వరగానే కోలుకుంటుందని వైద్యులు చెప్పడంతో బాధితురాలికి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని రకాలుగా తోడుంటామని హామీ ఇచ్చారు. పోలీసు కమిషనర్ వెంట రూరల్ ఏసిపి శుభమ్ ప్రకాష్, ఇన్స్‌పెక్టర్లు కరీంనగర్ వన్‌టౌన్ బిల్లా కోటేశ్వర్, కరీంనగర్ రూరల్ ప్రదీప్ కుమార్‌లు ఉన్నారు.

## ఎంఎల్ఎకు వినతి



ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:జగిత్యాల ఎంఎల్ఎ కార్యాలయంలో జగిత్యాలటౌన్ కెమిస్ట్ డ్రగిస్టు రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూర్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఎ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవరావు, కోశాధికారి రాజేంధర్, మహేంధర్, ప్రభాకర్, హనుమాండ్లు, మైపాల్ తదితరులు ఉన్నారు

## సిసి రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాపక్షం/బీర్‌పూర్:జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం జగిత్యాల ఎంఎల్ఎ డా.సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు కేడీసిసి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు సహకారంతో ఆదివారం యంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామప్రజలు ఎంఎల్ఎ సంజయ్‌కుమార్‌కి, ముప్పాళ రాంచందర్‌రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ హరీష్, మాజీ సర్పంచ్ గంగాధర్, చిర్నవేని శ్రీనివాస్, రవి, రమేష్, రమేష్, నరేష్ మూతినేని మల్లేష్, రమేష్, చల్ల లక్ష్మణ్ రావు, , రాజన్న, సుంచుకలా రాజన్న. ప్రభాకర్, ప్రజలు నాయకులు పాల్గొన్నారు

## నూతన నియమాకం..

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:జగిత్యాల పట్టణంలోని గణేష్‌నగర్‌కి చెందిన గణేష్ నగర్ రెసిడెంట్స్ సంక్షేమ మండలి నూతన ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా నాగిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మోటూరి శ్రీనివాస్ లను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు పన్నాల లింగారెడ్డి, ఆకుల సత్యనారాయణ తెలుపడం జరిగింది. ఎన్నికైన వారికి సభ్యులందరు అభినందనలు తెలిపారు.

## రజతోత్సవ సన్నాహక సమావేశానికి తరలిన నాయకులు

ప్రజాపక్షం/సారంగపూర్:జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం కరీంనగర్‌లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ న్నాహక సమావేశాని కి జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్‌తో కలి మండల నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండ ల పార్టీ అధ్యక్షులు తేలు రాజు, మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సాగి సత్యంరావు, జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు , అత్తినేని నరేష్, బాదినేని రవి, తిరుమల అరవింద్, జలంధర్, సాంబారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దు..

### మంథనిసిఐ రాజు



ప్రజాపక్షం/ముత్తారం :యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మంథని సీఐ రాజు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని బస్టాండ్ ఆవరణంలో శనివారం రాత్రి ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంథని సీఐ రాజు పాల్గొని మాట్లాడారు.గంజాయి, డ్రగ్స్ , గుట్కా తదితర మత్తు పదార్థాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటుందని వివరించారు. ఎవరైనా గంజాయి సేవించిన, గుట్కా అమ్మిన సమాచారం అందించాలని చెప్పారు. నేటి రోజుల్లో సైబర్ క్రైమ్స్ బాగా జరుగుతున్నాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఎస్సై నరేష్ మాట్లాడుతూ ఎవరైనా సైబర్ క్రైమ్ బాధితులు ఉంటే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. అనంతరం డయల్ 100, బాల్య వివాహాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు, విద్యా ప్రాధాన్యత, వృద్ధాప్యంలో తల్లిదండ్రుల సంక్షేమం తదితర సామాజిక అంశాలపై కళాకారులు తమ ఆటపాటలు, నాటకాల ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం ఎస్సై నరేష్ పోలీస్ కళాజాత బృందం తో పాటు హెడ్ కానిస్టేబుల్ మధునయ్య,కానిస్టేబుల్ అశోక్, శ్రావణ్ రెడ్డి,రమేష్, సత్యనారాయణ,వెంకట్ రెడ్డి,హోంగార్డు గోపాల్,రాజు,లక్ష్మణ్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు

### సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి ఆశోక్ కుమార్



ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:వృద్ధుల,సంరక్షణ, సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్రకార్యదర్శి హరిఆశోక్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిరాదరణకు గురవుతున్న వృద్ధుల హక్కుల పరిరక్షణ,పునరావాసం,భద్రతకు ,సమాజ హితానికి వారి నైపుణ్యాలను ఉపయోగించు కోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ ఏర్పాటు చేస్తేనే న్యాయం జరుగుతుందన్నారు.2019లో కేంద్రప్రభుత్వం వృద్ధుల సంరక్షణ చట్టంలో చేసిన సవరణలను పార్లమెంట్‌లో ఆమోదించడానికి రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులు రాజకీయాల కతీతంగా కృషి చేయాలని కోరారు.వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఇటీవల ప్రకటించిన విషయాన్ని వివరిస్తూ అసోసియేషన్ తరపున అశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు ,మల్యాల అధ్యక్షుడు ముదాం దేవరెడ్డి,గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి సౌదరి దుబ్బేశం,సారంగాపూర్ అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి,దేవేందర్ రావు, పుప్పాల నర్సింగ రావు,నారాయణ,జలజ,రాధ,జిల్లా,డివిజన్,మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ.8 కోట్లతో ఈద్గాలు, ఖబ్రస్థాన్‌ల అభివృద్ధి

### ఇఫ్తార్ విందులోఎమ్మెల్యే మక్కన్‌సింగ్



ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నియోజకవర్గంలోని ఈద్గాలు, ఖబ్రస్తాన్‌ల అభివృద్ధికి రూ.8 కోట్లు మంజూరు చేసినట్లు ఇప్పటికే పలుచోట్ల పనులు ప్రారంభమయ్యాయని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం గోదావరిఖని శారదనగర్ ఈద్గా వద్ద ముస్లిలకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీ వద్ద రూ.2 కోట్లతో ముస్లిం మైనార్టీలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. గోదావరిఖని ఫోరింక్లయిన్ ఈద్గా వద్ద కోటి రూపాయలతో చేపడుతున్న ప్రహారీ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముస్లిం మైనార్టీలకు బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసీల్దారు జి.కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు మహంకాళి స్వామి, ముస్తాఫా, ఆసిఫ్‌పాషా, మసీద్ కమిటీల పెద్దలు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కెటిఆర్ తీరును నిరసిస్తూ క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా



ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు స్థానిక ప్రజలు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాలని, సిరిసిల్ల పవర్‌లూం సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీలో మాట్లాడని కేటిఆర్ తీరును నిరసిస్తూ క్యాంప్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి తెలిపారు. ఆదివారం సుభాష్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగినపట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ సిరిసిల్ల ప్రాంతము తనకు రాజకీయ భిక్ష పెట్టిందని ఈ ప్రాంత వాసులను ఎవరికి ఏ ఆపద వచ్చినా తానే ముందుంటానని వారానికి నాలుగు రోజులు స్థానికంగానే సిరిసిల్లలోనే ఉంటానని ఈ ప్రాంత వాసులకు అనేక వాగ్దానాలు చేసి గెలిచి ఎమ్మెల్యే అయిన తరువాత ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వస్త్ర పరిశ్రమలో తాను చేసిన తప్పుడు విధానాల ఫలితంగా అనేక సంక్షోభాలు వచ్చి ఈ ప్రాంత వాసులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసిన వాటికి కనీస నైతిక మద్దతు కూడా తెలపకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీలో మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జ వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫామ్స్ కుట్టే మహిళా టైలర్స్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్స్ కుట్టడం కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువతో అదనపు నిధులతో జిల్లాలో గుర్తించబడిన 13 మండలాల మరియు అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు శనివారం నుండి తేదీ (22/03/2025 31/03/2025) వరకు సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల శ్రీరాంపూర్ ఎలిగేడు జూలపల్లి సుల్తానాబాద్ రూరల్ & అర్బన్ , కమాన్పూర్ శ్రీ ఆదివారం టైలరింగ్ కోఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని రూరల్ & అర్బన్ , ఎన్‌టిపిసి, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతర్గం పాలకుర్తి ధర్మారం పెద్దపల్లి అర్బన్ రామగుండము అర్బన్ మండలాల వారికీ ట్రెయింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంను డిఆర్‌డిఒఅధికారి పరిశీలించా రు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/ముత్తారం :1988–1989 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 36 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులుఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన అప్పటి ప్రధానోపాధ్యాయులు కేదరీ, ఐలయ్య, ఓరుగంటి రవీందర్, రాజయ్య తో పాటు మరి కొంతమంది ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.అప్పటి ఉపాధ్యాయులైన కేదారి, రాజయ్య, ఐలయ్య ఓరుగంటి రవీందర్ తోపాటు మరి కొంతమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన కమిషనర్

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : నూతనంగా వచ్చిన జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిశారు.జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం లో జగిత్యాల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్పందన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పలువురికి ఎమ్మెల్సీ పరామర్శ



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల, రాయికల్ మండలాల్లోని పలువురు కుటుంబాలను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిఆదివారం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.జగిత్యాల మండలం హన్మజీపేట్ గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ గౌడ్ తల్లి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. అలాగేరాయికల్ మండలంలోని అల్లిపూర్ లో అత్తినేని రాజన్న తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను జీవన్ రెడ్డి పరమర్శించి ధైర్యం చెప్పారు.జగిత్యాల పట్టణంలోని గొల్లపల్లి రోడ్ లో గల సిగ్మా హాస్పిటల్ లో నూతన కార్డియాలజీ విభాగాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిగ్మా హాస్పిటల్ యాజమాన్యాన్ని జీవన్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎన్‌వైకె ఆధ్వర్యంలో షహీద్ దివాస్

**ప్రజాపక్షం/చొప్పదండి :** నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చొప్పదండి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో షహీద్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ, నవతరం యూత్ ప్రెసిడెంట్ జాగిరి సాయి గణేష్, యువజన సంఘం నాయకులు చల్ల అనుష్, కొత్త అఖిల్, ఎబివిపి కరీంనగర్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ మునిగంటి రాజు తదితరులున్నారు.



## ఘనంగా పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలో మాదిగ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిజె పాటలతో, డప్పుచప్పుళ్లతో మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయం వరకు చేరుకుని నైవేద్యం సమర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరై అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకరపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా రమేష్, శ్రీనివాస్

**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండలంలోని కేశవపట్నం మొలంగూర్ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో ఆదివారం శంకరపట్నం మండలశాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇండ్ల స్థలాలు, ఇన్సూరెన్స్ సౌకర్యం, అక్రిడిటేషన్ కార్డుల వ్యవహారంపై సుదీర్ఘంగా చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తామని సమావేశంలో తీర్మానించారు. అనంతరం మండల శాఖ ప్రెస్‌క్లబ్ ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా బూర్ల రాజు, అధ్యక్షునిగా జక్కోజు రమేష్, ప్రధాన కార్యదర్శిగా మాతంగి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సతీష్, అర్జున్, సత్యనారాయణ, కోశాధికారిగా సదానందం, సహాయ కార్యదర్శిగా దేవుని రవీందర్, ప్రచార కార్యదర్శిగా తిరుపతిరెడ్డి, సలహాదారునిగా కొరిమి సంతోష్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులున్నారు.

### మిడ్ డే మీల్స్ కార్మికులను..

# ప్రభుత్వం శ్రమదోపిడీకి గురిచేస్తుంది

ఎఐటియుసి మిడ్ డే మిల్స్ జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్ మండిపాటు




**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మార్చి 26న మిడ్‌డే మిల్స్ కార్మికుల చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నాకు సిద్ధం కావాలని ఎఐటియుసి మిడ్‌డేమీల్స్ రాజన్నసిరిసిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్లారెడ్డిపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను చెప్పుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీసం లక్ష్మన్ మాట్లాడుతూ మిడ్‌డే కార్మికులు పిల్లలకు స్లాబ్‌రేట్ పెంచక మూడు సంవత్సరాలు గడుస్తుందన్నారు. విద్యార్థికి సగటున 30 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. గత 24 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమదోపిడీకి గురిచేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో ఉన్న మోదీ, బోడి జీతాలతో కార్మికులను విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల తరపున ఏఒక్క ప్రభుత్వం పట్టించుకున్న పాపానపోలేదని చెప్పారు. బడ్జెట్‌లో విద్యకు సంబంధించిన కేటాయింపులు లేవని ఆగ్రహించారు. పిల్లలకు పోషన్ అభియాన్ అని చెపుతూనే చిన్న పిల్లలపై కపటప్రేమ చూపిస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మికులు విరుచుకుపడ్డారు. సంవత్సరకాలంలో కార్మికులకు చాలీచాలని జీతాలతో పబ్బం గడుపుకు వస్తున్నామని, పుస్తెలతాడులు కూడా అమ్మే పరిస్థితి వచ్చిందని వంటకార్మికులు మీడియాతో తమగోడును చెప్పారు. మాకు న్యాయం చేసేంత వరకు నిరంతరం పోరాటం ఆగదని అన్నారు. ఈనెల హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా ఉంటుందని కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వంట కార్మికులు, ఎఐటియుసి కార్మిక నాయకులు వెంట ఉన్నారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పాపన్న

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణినగర్ ఆర్యవైశ్య సంక్షేమ సంఘం జగిత్యాల అధ్యక్షులుగా బొల్లం పాపన్న ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి రాజేషుని శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో మొత్తం 226కు గానూ 173 ఓట్లు పోల్ అయ్యాయని శ్రీనివాస్ తెలిపారు. అందులో 112 ఓట్లు బొల్లం పాపన్నకు రాగా, 61 ఓట్లు గుండ నరేష్‌కు వచ్చాయని 51ఓట్లతో బొల్లం పాపన్న గెలుపొందారని ప్రకటించారు. ఎన్నికల నియామక పత్రాన్నిఎన్నికల అధికారి రాజేశుని శ్రీనివాస్ అందజేశారు. కమిటీ సభ్యులు నూనె శ్రీనివాస్, రాజేశుని జీవన్, కోట శ్రీనివాస్‌లకు సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ముందస్తు అరెస్టులు పిరికిపంద చర్య

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** పోలీసులను అడ్డం పెట్టుకుని ముందస్తుగా అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లో జరిగే పార్టీ సమావేశానికి హాజరై అసెంబ్లీ సమావేశాల ముట్టడికి వెళ్తారనే ముందస్తు సమాచారంతో పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. రైతులకు ఇచ్చిన హామీలలో పూర్తి స్థాయిలో రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి ఆదిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి, కొమ్ముల జీవన్ రెడ్డి, వనతడుపుల నాగరాజు, పెద్దిరెడ్డి లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.






## పల్లెల్లో గాజుల పండుగ

**ప్రజాపక్షం/ ముత్తారం :** గ్రామాల్లో గాజుల పండుగతో గలగల ఆడుతుంది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, ముత్తారం,ఖమ్మంపల్లి, పారుపల్లి, మచ్చుపేట, లక్కారం గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో గాజుల పండుగతో గ్రామాలు గలగల లాడుతున్నాయి. అప్పుడు పెళ్లైన మరదలిని పుట్టింటికి పిలిచి, గాజులు తొడిగి, ఆశీర్వదిస్తు వదిన, మరదలు కూడా వదినకి గాజులు తొడిగి, నాలుగు మంచి మాటలు చెబుతూ ఈ పండుగ వాతావరణం ఎంతో ఆనందోత్సవాలతో జరుపుకుంటున్నారు. ఈ పండుగ కోసం వంద నుంచి వెయ్యి రూపాయల వరకు ఖర్చు పెట్టి గాజులు కొంటూ కొందరు వదినలు మరదలిపై వాళ్లకున్న ప్రేమను తెలియజేయడానికి మరో అడుగు ముందుకేసి.. మరదళ్లకు గాజులతో పాటు చీరెలు లేదా గిఫ్ట్‌లు ఇస్తూ ఆశీర్వాదం పొందుతున్నారు. ఈ గాజుల పండుగతో గ్రామాల్లోని మహిళలు సంబరాల్లో మునిగిపోతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండలంలోని సాంబయ్యపల్లి గ్రామానికి చెందిన కట్టెకోల మహంకాళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ పథకాల్లో వారికి అవకాశం కల్పించడంతో పాటు వారి కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్ తదితరులున్నారు.






## తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యనందించాలి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండల కేంద్రంలోని మాస్టర్‌మైండ్ స్కూల్ మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డిపేట ఎంఇఒ కృష్ణహరి హాజరయ్యారు. క్రమశిక్షణ,మంచినడవడికతో కూడిన విద్యనందించాలని సూచించారు. తక్కువఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తే ప్రోత్సహిస్తామని అన్నారు. అనంతరం మాస్టర్‌మైండ్ విద్యాసంస్థల చైర్మన్ రాజు మాట్లాడుతూ మాస్టర్‌మైండ్ విద్యలో క్వాలిఫికేషన్‌తోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నమని అన్నారు. చిన్నారులు వివిధ వేషధారణతో, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడే విధంగా చిన్నారుల నృత్యాలు అందరినీ అకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు ముఖ్య అతిథులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని శ్రీకృష్ణ హాస్పిటల్‌లో అమిరిశెట్టి కిషన్ స్మారక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ మేరకు శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యుడు సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. డాక్టర్ నరేందర్, సౌయిని విద్యల ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యారంగంలో విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులకు విద్యాగ్రంథాన్ని అందించిన అమిరిశెట్టి కిషన్ జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గట్టు నరేష్, డాక్టర్ కార్తీక్, ప్రముఖ విద్యావేత్త పుస్తక రచయిత అమిరిశెట్టి వసంత తదితరులున్నారు.

**ప్రజాపక్షం/చొప్పదండి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని కొలిమికుంట మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం చొప్పదండి మండలంలోని కొలిమికుంట గ్రామంలో సన్‌రైజ్ హాస్పిటల్, స్టార్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వారికి కావాల్సిన మందులు గ్రామ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, శ్రీనివాస్, రాజుగౌడ్, లక్ష్మణ్, హాస్పిటల్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2014–16 ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకుని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులు ఐలయ్య, రాజమౌళి, శరత్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టల నాగరాజు ఆర్మీ, పెద్ది శ్రీను. కళ్యాణ్, రాజశేఖర్, మహేష్, ప్రమోద్, శ్రీధర్ పాల్గొన్నారు.

## హనుమాన్ అర్ధమండల దీక్ష ప్రారంభం



ప్రజాపక్షం /మల్లాపూర్: వాల్గొండ గ్రామం లోని పవిత్ర గోదావరి తీరాన ఉన్న హనుమాన్ దీక్ష పీఠంలో అర్ధమండల దీక్షలలో భాగంగా హనుమాన్ భక్తులు మాలాధారణ గావించారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి దీక్ష పీఠంలో గురు స్వామి సాయి కిషోర్ ఆధ్వర్యంలో సుమారు 350 పైగా భక్తులు మాల ధారణ స్వీకరించారు. అనంతరం హనుమాన్ దీక్షపరులను భిక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమాన్దీక్షాపరులుగ్రామస్థులుఉన్నా రు.

## రూ.15 కోట్లతో ఆధునాతన షాపింగ్ కాంప్లెక్స్ భవనం



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తా వద్ద సింగరేణి నిధులు రూ.15 కోట్లతో ఆధునాతన షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణం చేపట్టనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ రాజ్ఠాకూర్ తెలిపారు. ఆదివారం సింగరేణి అధికారులతో కలిసి షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణం నమూనాను పరిశీలించారు. వ్యాపార, వాణిజ్య దుకాణదారుల కోసం నిర్మించనున్న ఈ భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. భవన నిర్మాణ విషయమై పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట సింగరేణి ఆర్జీ1 జీఎం డి.లలిత్కుమార్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మైనార్టీ నాయకులు




ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ రాజ్ఠాకూర్ను ఆదివారం క్యాంపు ఆఫీసులో స్థానిక కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. రామగుండం పట్టణంలోని హౌసింగ్బోర్డుకాలనీ వద్ద ముస్లిం మైనార్టీల కోసం రూ.2 కోట్లతో కమ్యూనిటీ హాల్ను నిర్మించనుండటంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## 'ముఖ ధ్రువీకరణ అటెండెన్స్'ప్రక్రియ విరమించుకోవాలి

హెచ్-1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో ముఖ ధ్రువీకరణ జియో అటెండెన్స్ సిస్టమ్ ప్రక్రియను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ హెచ్ 1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి డిమాండ్ చెశారు. శనివారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో యునియన్, క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు రాష్ట్ర వర్కొంగ్ ప్రెసిడెంట్ జి రాజశేఖర్, ఎ శ్రీనివాస్,రమేష్ లను పూల బుకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం యూనియన్ 2025 డైరీ, క్యాలండర్ లను రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు శుక్రవారం వైద్య ప్రజారోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మొబైల్ ఎనేబుల్డ్ ఫేషియల్ అథెంటిఫికేషన్ అండ్ జియో ఫీల్డ్ హాజరు (ఆధార్ బేసుడు అటెండెన్స్ సిస్టం) అమలు చెయుటకు ఉద్యోగుల వివరాల సేకరణకు విడుదల చేసిన సర్క్యులర్ వెంటనే రద్దు చేయాలని ఉద్యోగుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సిస్టం మొదటగా ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాలు, పల్లె దావఖాన , బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, పలు ఇనిస్టిట్యూషన్లలో ఈ సిస్టం అమలు చేయడం వలన క్షేత్ర స్థాయి ఉద్యోగుల సమయం వృధాచెయ్యడం తప్పా, ప్రభుత్వానికి మరేలాంటి ప్రయోజనం లేదన్నారు. దీంతో ఉద్యోగులకు తగిన సమయం సరిపడక,ఆరోగ్య కార్యక్రమల అమలు కు బంగం కల్గే ప్రమాదం లేకపోలేదన్నారు. వెంటనే ఆధార్ బేసిడ్ అటెండెన్స్ విరమించుకోచాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, ఆశావర్కర్లు చాలీ చాలని వేతనాల తో పనిచేస్తూన్నారని, ఎటా పెరిగిపోతున్న ఆరోగ్య కార్యక్రమాలతో క్షేత్రస్థాయి సిబ్బంది పనిఓత్తిడికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చెశారు.హెచ్ 1 యూనియన్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల సాధనకు కృషిచేస్తుందన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎర్పాటు చెశారు. అధ్యక్షుడిగా ఆరెల్ళి లక్ష్మ ణ్, కార్యదర్శిగా నాగభూషణం, కోశాధికారిగా సీతారమయ్య, జిల్లా అడ్వైజర్గా మేరీ సంపూర్ణ ,మరో 30 మందితో జిల్లా కమిటి ఎర్పాటు చెశారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి రాజశేఖర్ ,రాష్ట్ర నాయకులు ఏ శ్రీనివాసు, శ్రీనివాస్ వినిత్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా. కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, చంద్రమౌళీ,వైద్య ఉద్యోగులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు కరువు







ప్రజాపక్షం/గొల్లపల్లి : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు ఏటా ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. కానీ జగిత్యాల జిల్లా లోని గొల్లపల్లి మండలంలోని అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు ఆట, పాటలతో పాటు విద్యాబోధన అందించాల్సి ఉంటుంది. కానీ కేంద్రాలను సూపర్ వైజర్స్ పర్యవేక్షణ లోపంతో ఒంటి పూట బదులు నడుస్తున్నప్పటికి టీచర్లు సమయ పాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వెవరించడంతో చిన్నారుల పరిస్థితి అధ్వానంగా మారింది. మండలంలో 52 అంగన్ వాడి సెంటర్లు ఉన్నాయి.వానకాలంలో కొన్ని సెంటర్లో పైకప్పు చెడిపోయి వర్షపు నీరు చేరుతది, అంగన్ వాడి కేంద్రాలలో సగానికి పైగా మరుగుదొడ్లు లేకుండానే అంగన్ వాడి కేంద్రాలు నడిపిస్తున్నట్లు సమాచారం.ఇట్టి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదాని పలువురు అంటున్నారు.చిన్నారులు బాత్రూంకు వెళితే కేంద్రం బయటకు తీసుకు వచ్చి శుభ్రం చేస్తున్నారు. ఈ విషయం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండలంలో మరుగుదొడ్లు లేని అంగన్ వాడి కేంద్రాలను గుర్తించి వెంటనే మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు కోరుకుంటున్నారు.

## మెడికల్ కాలేజీ కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలి




ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖనిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజి ఎలైన్ కాంట్రాక్టర్ తరుణ్పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్లు డిమాండ్ చేశారు. ఆదివారం వారు ప్రజాపక్షం విలేఖరితో మాట్లాడుతూ కాలేజిలో పనిచేస్తున్న సెక్యూరిటి, శానిటేషన్ స్వీపర్లు, స్కావేంజర్లకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా ఆర్థిక శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. చట్ట ప్రకారం సెలవులు, బోనస్లు చెల్లించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించకుండా కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్న కాంట్రాక్టర్ లైసెన్సును రద్దు చేయాలన్నారు. కాలేజి ప్రిన్సిపాల్ హిమబిందు వెంటనే స్పందించి కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఖనిలో కాగడాల ప్రదర్శన

ప్రజాపక్షం/గోదావరిఖని : కామ్రేడ్ షహీద్ భగత్సింగ్, రాజ్గురు, సుఖ్దేవు 94వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని పట్టణంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు), భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కాగడాల ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఎ.ధర్మేందర్లు మాట్లాడుతూ నేటి విద్యార్థి యువతరం భగత్సింగ్ ఆశయ సాధన కోసం పోరాటం చేయాలన్నారు. యువశక్తిని ధ్వంసం చేస్తున్న నేటి పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కామ్రేడ్ల పోరాట స్ఫూర్తితో ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు ఈదునూరి నరేష్, ఈ.రామకృష్ణ, ఐ.రాజేష్, ఎస్.రాజన్న, కొంద్ర మొగిలి, ఎం.కొమురయ్య, పి.మొండయ్య, ఎన్సి.బాబు, సిహెచ్.శేఖర్, రాజు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

* కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ రాజ్ఠాకూర్ ఆదివారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన 148 మంది కల్యాణలక్ష్మి, 23 మంది షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.1,71,19,316 లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు అయిదుమార్లు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతిఒక్కరూ నేరుగా తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసీల్దారు జి.కుమారస్వామి, కాంగ్రెస్ నగర, పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, నాయకులు మహంకాళి స్వామి, ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 120 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాపక్షం/వీణవంక:వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 120 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. గద్దల రవి, తాడం రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు డిసిఎం వ్యాన్లో రేషన్ బియ్యాన్ని 250 ప్లాస్టిక్ సంచులలో దాదాపు 120 క్వింటాళ్లు తరలిస్తుండగా పట్టుకుని వాహనాన్ని పోలీస్స్టేషన్కు తరలించారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

## గోదావరిఖని సమ్మక్క జాతర వద్ద సకల సౌకర్యాలు

* పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కన్సింగ్



ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని పట్టణంలోని గోదావరినది సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రదేశం వద్ద భక్తులకు సకల సౌకర్యాలు కల్పించనున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ రాజ్ఠాకూర్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే మక్కన్సింగ్ సింగరేణి ఆర్జీ1 జీఎం డి.లలిత్కుమార్తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. వచ్చే ఏడాది జాతర జరగనున్నందున ఆలోగా అన్ని పనులు పూర్తి చేసి జాతరను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రూ.3 కోట్లతో ఈకో పార్కు, రహదారులు, షెడ్లు, మరుగుదొడ్లు, సైడ్వాల్స్, స్నానఘట్టాలు, పుష్కరఘాట్ వంటి పనులను సింగరేణి సహకారంతో చేపడ్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రూ.98 లక్షలతో ఒసిపి5 పక్కన ఉన్న ఖబ్రస్థాన్ వద్ద చేపడ్తున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మక్కన్సింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, సింగరేణి ఎస్వోటూ జీఎం గోపాల్సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్బాబు, జితేందర్సింగ్, వరప్రసాద్, వసంతకుమార్, కుమారస్వామి, రాజు, దుర్గప్రసాద్, వీరారెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం

ప్రజాపక్షం/ నస్పూర్ : నస్పూర్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాన్ని 25వ తేదీ మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సిరిపురం రామన్న తెలిపారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నామని, అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని కృపకు పాత్రుల వ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ముఖ్య సలహాదారు సెరబంధం, చిప్ప రాజేష్, దేవసాని నాగరాజు, శ్రీనివాస్, వెంకటేష్, మండె వెంకన్న, సత్తయ్య పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవితా దినోత్సవ పురస్కారం పొందిన కాపురపు రవికుమార్



ప్రజాపక్షం/ మందమర్రి : మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన కవి కాపురపు రవికుమార్ (విరాగి) అంతర్జాతీయ కవితా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉగాది నగదు బహుమతుల కవితల పోటీలో ప్రథమ స్థానం సాధించారు. 500 మందికి పైగా కవులు పాల్గొన్న ఈ పోటీలో రవికుమార్ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలు ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని చారిత్రక ఆధ్యాత్మిక నగరం రాజమహేంద్రవరంలో నిర్వహించబడాయి. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, భీమన్న సాహితీ నిధి ట్రస్ట్, శ్రీశ్రీ కళావేదిక సంయుక్తంగా నిర్వహించిన జాతీయ సదస్సు సందర్భంగా ఈ బహుమతులను అందజేశారు. పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న సతీమణి డాక్టర్ బోయి హైమవతి, శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారి చేతుల మీదుగా కాపురపు రవికుమార్ నగదు బహుమతిని, ఆత్మీయ సత్కారాన్ని స్వీకరించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, పొన్నారం గ్రామస్తులు రవికుమార్‌ను అభినందించారు.

## ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి తెలియజేయాలి

### మాజీ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి తెలియజేయాలని మాజీ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ పార్థసారధి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రేమల గార్డెన్ లో భారత్ కల్చరల్ అకాడమి, ఆదివాసీ సాంస్కృతిక పరిషత్, ఓం సాయి తేజ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో సినీ నటుడు సాయికుమార్‌కు కొమురం భీం జాతీయ పురస్కార ప్రధాన వేడుకలో ఆదిలాబాద్ ఎంపి గేడం నగేష్, ఎంఎల్‌ఏ కోవలక్ష్మి , జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, నాగబాల సురేష్, నటులు బాబూమోహన్, శివారెడ్డి తో కలసి పాల్గొని మాట్లాడారు. కొమరం భీమ్ జిల్లా మహాయోధులకు జన్మనిచ్చిన గడ్డ అని స్పష్టం చేశారు. 2014లో నిర్మించి విడుదల చేసిన కొమరం భీమ్ డాక్యుమెంటరీ చిత్రానికి గాను 4 నంది అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. డైలాగ్ కింగ్ సాయి కుమార్ కు కొమురం భీం జాతీయ పురస్కార అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆసిఫాబాద్ కు కొమరం భీమ్ జిల్లా పేరు రావడంలో ఎంఎల్‌ఏ కోవలక్ష్మి ప్రత్యేక శ్రద్ధ చూపించారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ ఎంపి గోడెం నగేష్, ఎంఎల్‌ఏ కోవలక్ష్మి మాట్లాడుతూ ఆదివాసీలకు లిపి లేదని భాష మాత్రమే ఉందన్నారు. ఆదివాసీల ఉనికి, మునగడ కనుమరుగవుతున్న సమయంలో ఈ కార్యక్రమంను నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా చూడాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ముందుముందు జిల్లాలో మరెన్నో చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొమురం భీం జిల్లాలో సినిమా షూటింగ్ లు జరుపుకోవడానికి అనువైన స్థలమని, జిల్లాలో దట్టమైన అడవులు, వాటర్ ఫాల్స్, ప్రాజెక్టులు, పర్యాటక కేంద్రం జోడేఘాట్ ప్రాంతం ఉందన్నారు. టీవీ, సినిమా దర్శకుడు నాగబాల సురేష్ మాట్లాడుతూ కొమరం భీమ్ చరిత్రను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి ఈ జాతీయ వేడుకలను ఇక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరిగేల నాగేశ్వర్ రావు, కొమురం భీం మనువడు సోనే రావ్, సినీ దర్శకులు రాహుల్, రామ్ సత్యనారాయణ, నటుడు రామ్ జగన్, విజయ్ కుమార్, అర్జు మాస్టర్, మల్లికార్జున్ అలిబిన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నెరవేరుస్తాం

### ఐఎన్‌టియుసి జనరల్ సెక్రెటరీ బి.జనక్ ప్రసాద్

ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ : సింగరేణి కార్మికుల ఎన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్న సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని, నూతన బొగ్గు గనులతోనే సంస్థ మనుగడ కొనసాగుతుందని ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ బి. జనక్ ప్రసాద్ అన్నారు. మార్చి 9న శ్రీరాంపూర్ ఏరియాలోని మనోరంజన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్, రిటైర్డ్ కార్మికుల ఆత్మీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. సంస్థలోని 30 వేల కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపు కోసం ఐఎన్‌టియుసి యూనియన్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. 2026 నాటికి 5 గనులు మూతపడనున్న నేపథ్యంలో భవిష్యత్తులో సింగరేణి 100 ఎంటి.ల ఉత్పత్తి సాధించేందుకు సంస్థ తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా బొగ్గు సంస్థలు యాక్షన్ లో పాల్గొనాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 2024లో ప్రధాని నరేంద్ర మోడీని కలిసి చర్చించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినట్లు గుర్తుచేస్తూ, ఈ సమయంలోనే కార్మికుల కోసం అనేక హక్కులను సాధించగలిగామని చెప్పారు. 135 సంవత్సరాలుగా సింగరేణి దేశ సేవలో కొనసాగుతుందని, మరొక 100 సంవత్సరాలు అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సింగరేణి ఆర్థిక పునాదులను మరింత బలంగా చేసేందుకు నైని బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభమైన వెంటనే అక్కడ 16 మెగావాట్ల థర్మల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, నరసింహారెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, కలవేన శ్యామ్, ప్రధాన కార్యదర్శులు గరిగే స్వామి, ఏనుగు రవీందర్ రెడ్డి, పేరం రమేష్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ తిరుపతి రాజు, ఉప ప్రధాన కార్యదర్శి ఐరెడ్డి తిరుపతిరెడ్డి, ల్యాగల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్ రవి, ఏరియా నాయకులు శీలం చిన్నయ్య, జీవన్ జోయల్, కొలిపాక సమ్మయ్య, సంతోష్, ప్రసాద్ పాల్గొన్నారు.

## సంస్థాగత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి

### ఈరవర్తి అనిల్ కుమార్



ప్రజాపక్షం/ఆసిఫాబాద్: కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్, జెబి, జెబి, జెఎస్ జిల్లా కోఆర్డినేటర్ ఈర వర్తి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వోడపల్లి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఆయన ఎంఎల్‌సి దండే విఠల్‌తో కలిసి హాజరయ్యారు. మాట్లాడిన అనిల్ కుమార్ దేశం కోసం గాంధీ వంటి మహనీయులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిసిలకు అన్యాయం జరుగుతున్నా, బిజెపిలోని బిసి నాయకులు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. తెలంగాణలో బిసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపించామని, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భాస్కర్, నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ నాయక్, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, మాజీ ఎంఎల్‌ఏ సక్కు, జెడ్పి మాజీ చైర్మన్ గణపతి, యువజన జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, ఎఎంసి మాజీ చైర్మన్ గాదవేణి మల్లేష్, మునీర్, మాజీ ఎంపిపి బాలేశ్, మండల అధ్యక్షుడుమసాదేచరణ్, నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష స్వీకరించిన భక్తులు



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కాగజ్‌నగర్ మండలం చింత గూడ కోయవాగు హనుమాన్ ఆలయంలో హనుమాన్ భక్తులు హనుమాన్ దీక్షలు స్వీకరించారు. ఆయా గ్రామాల 25 మంది భక్తులు సిర్పూర్ (టి) మండలంలోని టోంకిని హనుమాన్ ఆలయంలో హనుమాన్ మాలాధారణ చేసి దీక్ష తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సురేష్, చిన్న స్వామి గోవిందుల రాజు, స్వాములు పిరిసింగుల వినోద్, కోట నరేష్, గుమ్మడి నరేష్‌తో పాటు హనుమాన్ దీక్షపరులు ఉన్నారు.

## బోరిగాం గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు కృషి

### ఎంఎల్‌సి దండే విఠల్



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బోరిగాం గ్రామ సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఉమ్మడి ఆదిలాబాద్ ఎంఎల్‌సి దండే విఠల్ హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం స్థానిక ఎంఎల్‌సి నివాసంలో ఎంఎల్‌సి దండే విఠల్‌ను బోరిగాం గ్రామ యువకులు, గ్రామస్థులు కలిసి సమస్యలు విన్నవించారు. గ్రామంలో పలు సమస్యలు నెలకొని ఉన్నాయని దీంతో ఇబ్బందులు పడుతున్నామని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇట్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు గజ్జల జయలక్ష్మి , సురేష్, రాజన్న, బాపురావు, రాజు, షేక్ తాజ్, చిన్నన్న, రమేష్ నాయక్, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పూలాజీబాబా చూపిన మార్గంలో నడవాలి



ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్ : సంత సద్గురు పూలాజీబాబా చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం రాస్పల్లి గ్రామంలో 12వ అధ్యాత్మిక జ్ఞాన సత్సంగ ప్రవచన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా లెండుగురె శ్యామ్‌రావు మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ పూలాజీబాబా చూపిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సంస్థాన్ పట్నాపూర్ ప్రధాన కార్యదర్శి దాదారావ్ మగడే, బాగవంత్ రావ్, ప్రకాష్ మగడే, తిరుపతి కోలే, వాడై సోమాజీ, కాశన్న తుంగెడ, గ్రామ పటేల్ ముహూర్తే మల్లేష్, ధాన్యన మండల కేంద్ర కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లకు చట్టభద్రత హర్షణీయం

ప్రజాపక్షం/ జన్నారం : ఎస్‌సి వర్గీకరణ, బిసి రిజర్వేషన్లకు చట్టబద్రత హర్షనీయం అని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. లాగే, జిల్లా ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్క, ఖానాపూర్ ఎంఎల్‌ఏ వెడ్మా బొజ్జు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దుమల్ల రమేష్, ఎఎంసి చైర్మన్ లక్ష్మీ నారాయణ, వైస్ చైర్మన్ ఫసిఉల్లా, మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్కే-7 ఉద్యోగుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని కృష్ణ కాలనీ శాంతి మైదానంలో ఆదివారం ఆర్‌కె 7 ఉద్యోగుల అన్ని రిలే లకు సంబంధించి క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించారు. మొదటగా ఎఐటియుసి యూనియన్ నాయకులు బాజి సైదా, అశోక్, పేరం రమేష్, మారెపల్లి సారయ్య, మెరుగు శ్రీనివాస్, చెవుల శ్రీనివాస్, బొలిశెట్టి శ్రీకాంత్, నాయకులు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలిచిన వారికి ఆనందం, ఓడిన వారికి అనుభవం దక్కుతుందన్నారు. క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని ప్రతి ఒక్కరూ గెలుపోటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు పెట్టి ప్రోత్సహిస్తామన్నారు.

## నేడు ఎలకపల్లి, చెడువాయి గ్రామాల్లో వారసంతల వేలం

ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ : మండలంలోని ఎలకపల్లి, చెడువాయి గ్రామపంచాయతీలలో నేడు వారసంతల వేలం నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, జయశ్రీతెలిపారు. వారసంతల వేలంలో మండలంలోని పలు గ్రామాల ప్రజలు పాల్గొనవచ్చని, గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు వేలం ప్రారంభమవుతుందని తెలిపారు. వేలంలో అత్యధిక ధరకు పిలిచిన వారికి వార సంత హక్కు దక్కుతుందని, అయితే వేలం నిర్వహణ, రద్దు చేయుటకు పూర్తి హక్కు గ్రామపంచాయతీ అధికారులకే ఉంటుందని స్పష్టం చేశారు. నియమ, నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.

## ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా



ప్రజాపక్షం/ నస్పూర్ : ఎన్నికలకు సంబంధం లేకుండా ప్రతి ఏడాది రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేస్తున్నాం అని మంచి ర్యాల ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. నస్పూర్ పట్టణంలోని ఎవి ఫంక్షన్ హాల్‌లో కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం సోద రీమణులకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్ర మంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొని మాట్లా డారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరీమ ణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజే శారు. కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం మహిళలు ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు సురేఖను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, యువజన కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 8 ఎద్దులు పట్టివేత



ప్రజాపక్షం/ కాసిపేట : మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమ గూడెం మధుర జంక్షన్ హోటల్ వద్ద శనివా రం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసు లు అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 8 ఎద్దులను పట్టుకున్నారు. వాంకిడి కి చెందిన షేక్ ఈసుబ్, షేక్ ఆసిమ్ అనే వ్యక్తులు రెండు ట్రాలీల్లో ఈ ఎద్దులను వాంకిడి, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మండ లాల గ్రామ సంతల్లో కొనుగోలు చేసి, రాజా రాంపల్లి మార్కెట్‌కు తరలిస్తుండగా మధుర జంక్షన్ హోటల్ వద్ద పోలీసులు నిలిపి తని ఖీ చేశారు. అనుమతి పత్రా లు లేనందున 2 ట్రాలీలను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న 8 ఎద్దులను కాసిపేట పశు వైద్యాధికారి ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి, సంర క్షణ నిమిత్తం సుల్తానాబాద్‌లోని గోశాలకు తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు నిలిపివేత..

డిఇ జి.రాఘవేంద్ర రాజు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిత్యం సర ఫరా చేసే మిషన్ భగీరథ నీళ్లు నిలిపివేయ డం జరుగుతుందని,నీటి శుద్ధి కేంద్రంలో 500 కెవి ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ చేయడం వల్ల వాటర్ నిలిపివేయడం జరిగిందని డిఈఐ రాఘవేంద్ర రాజు తెలిపారు.నిర్మల్ జిల్లా లోని లక్ష్మణచందా నిర్మ్ సోన్,మండలా లను మిషన్ భగీరథ నీళ్లను నిలిపి వేయడం జరిగిందని ఆయన మండల ప్రజలు సహక రించాలని కోరారు.

## దేశ ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడాలి

సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ,టి.యు.సి.ఐ,పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ విగ్రహానికి పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బక్కన్న, రామలక్ష్మ ణ్,ఎస్.గంగన్న,ఎండిగఫూర్,(పి.ఓ.డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ దేశంలోని విద్యార్థి యువజన, మహిళల, రైతుల,కూలీల నిరుద్యోగుల వలన కూలీల మరణాలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయి.దేశ సంపద కొద్ది మంది చేతుల్లోకి 1శాతం ఇంకా ఉన్న బిలియన్ ఇయర్స్ చేతుల్లోకి 40 శాతం పోతు న్నది.ఆదాని అంబానీ దేశ సంస్థలన్నీటిని కారు చేయకగా కొంటున్నారు.తిరిగి కార్పొరేట్ లో ధనవంతులకే 14 లక్షల కోట్ల రైతులు కల్పించడం ఎంతరకు సబని ప్రశ్నిం చారు.దేశంలో అవినీతి పక్షపాతం హింస దోపిడీ నిత్యావ సర సరుకుల ధరలు గణనీయంగా పెరిగిపో పోతూనే ఉన్నాయి. యువత దేశభక్తితో చైతన్యవంతంగా దేశ సంప దను కొల్లగొట్టుతున్న వారికి వ్యతిరేకంగా పోరాడాల న్నారు.సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలు పునిచ్చారు.ఈ కార్యక్రమంలో (టియుసిఐ),(పిఓడబ్ల్యు) నాయకులు గంగామణి,విజయలక్ష్మి ,కవిత,చిట్టి, లలిత, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మూల్యాంకన విధులను పారదర్శంగా నిర్వహించాలి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లాలో సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన స్పాట్ వాల్యూవేషన్ క్యాంపు నిర్వహించబ డుతుందని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు కేటాయించ బడ్డ సిసిఓలు,ఎసిఓలతో సమన్వయ సమావేశము నిర్వ హించి,మూల్యాంకనం విధులు చాలా పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు.10వ తరగతి పరీ క్షలు నిర్వహించబడుతున్నాయని,ప్రతి పరీక్ష తదుపరి వివిధ జిల్లాల నుండి దాదాపు 1,27,748 జవాబు పత్రాలు జిల్లాకు చేరుతాయని,వీటి మూల్యాంకనంలో భాగంగా కోడింగ్ ప్రక్రియ కోసం విధులు కేటాయించబడ్డ సీసీవోలు,ఏసీవోలు తమ విధులను జాగ్రత్తగా,పారదర్శ కంగా నిర్వహించాలని,ఎటువంటి పొరపాట్లు చేయరాదని ఆయన వారికి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్జేడీ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు,వరంగల్ సత్యనారా యణ రెడ్డి జూమ్ సమావేశం ద్వారా ఇక్కడి అధికారులకు క్యాంపు నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశా రు. ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం లాగే మూ ల్యాంకనం విధులను చక్కగా నిర్వహించి,విజయవంతంగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సహాయ గణాంక సమన్వయకర్త లింబాద్రి,సహాయ కోడి ంగ్ అధికారులు బి.లక్ష్మ ణ్ రావు,యన్.వేంకటేశ్వర్,ఎం. పరమేశ్వర్,రతన్ కుమార్,రమేష్ బాబు లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణంపై తాపీ మేస్త్రీలకు శిక్షణ



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : హౌసింగ్ డిపార్ట్మెంట్,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణం కై నిర్మల్ జిల్లాలోని వివిధ మండ లాలు,పట్టణాల నుండి ఎంపిక చేసిన తాపీ మేస్త్రీల ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం నిర్మల్ లోని ఎన్టీఆర్ స్టేడియం బిల్డింగ్ లో ముగిసింది.మేస్త్రీలతో కలిసి ఇంది రమ్మ ఇళ్ళ నిర్మాణానికి సంబంధించిన ముగ్గులను, మోడల్ హౌస్ నిర్మాణానికి సంబంధించి నేర్చుకున్న మెల కువలను హౌసింగ్ పీడీ కె.రాజేశ్వర్ అడిగి తెలుసుకున్నా రు.శిక్షణ పొందిన మేస్త్రీలు కూడా ఈ శిక్షణ తమకు ఇళ్ల నిర్మాణం చేపట్టే క్రమంలో ఎంతగానో దోహదపడుతుందని తమకు తెలువని అనేక విషయాలను ఇక్కడ నేర్చుకున్నా మని పేర్కొన్నారు. పిడి.కే.రాజేశ్వర్మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుందన్నారు.ఇప్పటికే గ్రామాల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తున్నామన్నారు.జిల్లాలో సరైన నివాసం లేనటువంటి అర్హులైన నిరుపేద ప్రజలకు ఇంటిని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని తక్కువ ఖర్చుతో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ఇవ్వడానికి మేస్త్రీల ప్రా మాణాలతో నిర్మించి ఇవ్వ డానికి మేస్త్రీల ప్రాముఖ్యత చా లా ముఖ్యమని నైపుణ్యం తెలిపారు.మేస్త్రీల కొరత ఉందని ఈ శిక్షణ ఇండ్ల నిర్మాణం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాక్ శిక్షకులు ఎం.మహేష్ కుమార్ శిక్షణ పొందిన మేస్త్రీలు పాల్గొన్నారు.

## యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : భారతదేశ స్వేచ్ఛ,స్వాతంత్రం కోసం బ్రిటిష్ పాల నకు వ్యతిరేకంగా పోరాడి ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలను మార్చి 23 నుండి 30 వరకు జరపాలని,నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్ వసతి గృహం లో భగత్ సింగ్ చిత్రపటా నికి పూలమాల లేసి నివాళ్ల అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్. యు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సింగారి వెంకటేష్ మాట్లా డుతూ..మన దేశ భవిష్యత్తును కాపాడుకోవడం కోసం దేశంలో ఉన్న విద్యార్థులు,యువకులు విప్లవ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్,రాజ్‌గురు, సుఖదేవ్ లపోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మరో స్వతంత్ర పోరాటానికి యువతీ,యువకులు,ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదే పోరాట స్ఫూర్తితో భగత్ సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ ల 94వ వర్ధంతి వారోత్సవాలను ఈ నెల 23 నుండి 30వరకు గ్రామ గ్రామాన జరపాలని భగత్ సింగ్ అందించిన వారసత్వంతో దేశ రక్షణకై పాటు పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు తరుణ్, సంతోష్, ఆదిశేశవ,రామ నాయుడు,కళ్యాణ్, కిషోర్,శివ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ అభయారణ్యాన్ని సందర్శించిన జడ్జి ప్రమీల జైన్



ప్రజాపక్షం/ జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ అభ యారణ్యం ఇంధన పెల్లి రేంజ్‌లో ఆదివారం ఉదయం అదిలాబాద్ జూనియర్ సివిల్ జడ్జి ప్రమీల జైన్ కుటుంబ సభ్యులతో కలిసి పర్యటించారు. అభయారణ్యాన్ని సందర్శించిన జడ్జికి స్థానిక ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ అటవీ సిబ్బందితో కలిసి స్వాగతం పలికారు. అనంతరం మైసమ్మ కుంట, కామన్ పెల్లి వాచ్ టవర్‌ను సందర్శించి వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన నీటి కుంటలను పరిశీలించారు. అక్కడి పక్షుల రాగాలతో ఉల్లాసంగా గడిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి ప్రమీల జైన్ కుటుంబ సభ్యులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలీ భవన కమిటీలో మార్పు కోసం నిరసన దీక్ష



ప్రజాపక్షం/ కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణ పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షు డు దాసరి వెంకటేష్, ప్రధా న కార్యదర్శి కొంగ సంపత్ కుమార్ పద్మశాలి భవన కమిటీలో మార్పు కోసం ఈనెల 30న శాంతియుత నిర సన దీక్షకు పిలుపునిచ్చారు. భవన కమిటీలో కొత్తవారికి అవకాశం కల్పిస్తూ ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు. మార్చి 23న కాగజ్ నగర్ బస్టాండ్ ఎదురుగా గల సామల సదాశివ మాస్టర్ విగ్రహం వద్ద వినతిపత్రం అందజేశారు. ఉగాది సందర్భంగా భవన కమిటీలో మార్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గడదాసు నారాయణ, ఉపాధ్యక్షులు పదాల రాజయ్య, పొట్లబత్తిని సదానందం, వంగరి రవికుమార్, గౌరవ సలహాదారులు బంక వీరయ్య, గడదాసు శంకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల విశ్వేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు బొల్లు చంద్రమౌళి, బింగి రమేష్, వాసాల తిరుపతి, బుర్ర శ్రీనివాస్, పైడిమర్రి వెంకటేశ్వర్, సామల సదానందం పాల్గొన్నారు.

## ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష

డైరెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/ మందమర్రి : సింగరేణి సంస్థలో నిర్దేశిత లక్ష్యాలను



చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ అంకి తభావంతో పని చేయాలని, రాబోయే వేసవి కాలంలో కార్మికుల భద్రత, ఆరోగ్య సూత్రాలను పాటిం చాలని ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. మార్చి 23న మందమర్రి ఏరియాలోని కెకె ఒసిపిని ఆయన సందర్శించి, గనిలోని విభిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికా రులకు పలు సూచనలు ఇచ్చారు. ఏరియా జీఎం జి.దేవేందర్ డైరెక్టర్ వెంకటేశ్వర్లును మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ సిఎం రఘుకుమార్, ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, కెకె ఒసి ప్రాజెక్టు ఆఫీ సర్ మల్లయ్య, కెకె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజ నీర్ వెంకటరమణ, ఏరి యా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : పది లక్షల ఇన్సూరెన్స్ చెక్కు వేరిటాస్ ఫైనాన్స్ సంస్థ ద్వారా అందజేసినట్లు మేనేజర్ సంజీవ్ తెలిపారు. డ్యూటీ ముగించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా ప్రమాదవశాత్తు అమ్దాపూర్‌కు చెందిన మల్లెపూల సతీష్‌గౌడ్ మృతి చెందాడు. దీంతో సతీష్‌గౌడ్ నామిని అయిన భార్యకు ఇన్సూరెన్స్ పది లక్షల చెక్కును సంస్థ మేనేజర్ సంజీవ్, ఏరియా మేనేజర్ రాము అందజేశామన్నారు. ప్రతిఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలని, ప్రదాలు జరిగినప్పుడు కుటుంబానికిఆర్థికంగా బాగుంటుందన్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపు

ప్రజాపక్షం/ నందిపేట్ : నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మీసాల లక్ష్మి నారాయణ ఆదివారం మల్లారం నుంచి కొత్తపల్లి వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామస్తుల వినతి మేరకు ఆదివారం స్వచ్ఛందంగా బ్లేడ్ ట్రాక్టర్ పెట్టి పిచ్చి మొక్కలు తొలగించారు.

## తాగునీటి సమస్య రాకుండా చర్యలు

అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ప్రజాపక్షం/గంగాధర: గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో వేసవికాలంలో చొప్పదండి నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం సంధర్బంగా చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకు ండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆద్వర్యంలోతాగునీటికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఎస్ సి బ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్రాగునీటి ఎద్దడి రాకు ండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభు త్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన మిషన్ భగీరథ అధికారు లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపిడివోలు, ఎంపివోలు పాల్గొన్నారు.




# ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం



ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండలం ధన్నూర్ (బి) గ్రామాన్ని రానున్న నాలుగు సంవత్సరాలలో ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్ది సుందరంగా తయారు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి ఆడె గజేందర్ అన్నారు. గ్రామంలో మహత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద దాదాపు 8 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ గ్రామంపై ప్రత్యేక దృష్టి పెట్టారని త్వరలోనే ఈ గ్రామానికి వచ్చి బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు గ్రామానికి కావలసిన అంగన్‌వాడీ కేంద్రాలు,లైబ్రరి,ఇందిరమ్మ ఇండ్లు తదితర పనులు ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపుల చంటి, నాయకులు వినయ్ రెడ్డి, యాల్ల ఇంద్రా రెడ్డి, గొర్ల రాజు, మాజీ సర్పంచ్ భూదేవి అడెల్లు, బద్దం పోతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి




ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం అన్నారు. ఆదివారం ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా సాయిరెడ్డి పెట్రోల్ బంక్ దగ్గర భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కార్యదర్శి రఘురాం మాట్లాడారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గుని నిల్చోబెట్టి ఉరి వేఇసంది ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరిందన్నారు. వారి స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి యువత పోరాడాలని నూతన జాతీయ విద్యావిధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చిందన్నారు. కార్యక్రమంలో అంజలి, రంజిత్, నవీన్,కృష్ణ, సుబోద్, ప్రదీప్, రమేష్, శివాజీ పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మిస్తాం

సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు



ప్రజాపక్షం/పిట్లంః జుక్కల్ నియోజకవర్గంలో బంజారా భవన్ నిర్మిస్తామని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పేర్కొన్నారు. ఆయన ఆదివారం పిట్లం మండలకేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కొరకు ఆయన చూపిన మార్గం అనుసరణీయమన్నారు. వారి సందేశాన్ని సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. సేవాలాల్ బోధనలను సమాజంలోకి తీసుకెళ్ళడంతో పాటు మనవంతు వాటిని పాటించడానికి కృషిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి బంజారాల అభివృద్ధికి కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులు



ప్రజాపక్షం/నిజాంసాగర్ : మహ్మద్‌నగర్ మండలంలోని దూప్‌సింగ్‌తాండా గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు కృషితో చేపట్టడం జరుగుతుందని పిట్లం ఏఎంసీ చైర్మెన్ మనోజ్‌కుమార్, మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్ అన్నారు. ఎస్టీసెల్ అధ్యక్షుడు సవాయిసింగ్ ఆధ్వర్యంలో ఈ పనులను ప్రారంభించగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం నిదులతో ఈ పనులు మండలంలోని ప్రతీ గ్రామంలో చేపట్టడం జరుగుతుందన్నారు. గడిచిన 20 రోజుల్లో కోటి రూపాయల వ్యయంతో రోడ్ల పనులు పూర్తయ్యాయని, మరో 35 లక్షలతో నిర్మాణాలతో పాటు మురికి కాలువలు సైతం చేపడుతున్నామని, ఈ పనులు పూర్తి అయితే గ్రామాల్లో సమస్యలు దూరమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు



ప్రజాపక్షం/నిజాంసాగర్ : మండలంలోని గోర్గల్ గేటు సమీపంలో ఆదివారం నాడు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ నిన‌ర్వహించారు. ఇందులో భాగంగా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి వారికి అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, కార్లలో ప్రయాణిస్తున్న వారు సీటు బెల్టు, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తేచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ పట్టణం, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన నివాసంలో కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్, మాజీ మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ నార్ల సురేష్ గుప్తా, నాయకులు రవిందర్ రెడ్డి, ఏజాస్, నర్సింలు, మోహన్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, నాందేవ్, జీవన్, నబి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ బోనాల పండుగలో పోచారం, కాసుల



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలోని నల్ల పోచమ్మ ఆలయంలో జరిగిన బోనాల పం డుగలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని అమ్మవారికి సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో సుభిక్షంగా ఉండాలని, అమ్మవారిని ప్రార్థించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, నరసన్న చారి, కిరణ్, గొంట్యాల బాలకృష్ణ, మల్లికార్జున్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కొమురయ్యకు సత్కారం




ప్రజాపక్షం / బాన్సువాడ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన మల్క కొమరయ్యను ఆదివారం కామారెడ్డి తపస్ జిల్లా నాయకులు కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్సీలు ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తపస్ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్, నాయకులు రవింద్ర ఆర్య, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్, కిష్టయ్య, నరసయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/నిజాంసాగర్ : నిజాంసాగర్ మండలంలోని 2008 – 2009 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు తమ పూర్వ గురువులను శాలువాలు, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి తమ అలనాటి ఆనందాలు, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తాము ఇప్పుడు ఎలాంటి పనులు చేస్తున్నారు, కుటుంబాల నేపథ్యం గురించి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.

## రూ.13.35 కోట్లతో అభివృద్ధి పనులు



**ప్రజాపక్షం/గణపురం:** భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.13.35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. లక్ష్మారెడ్డిపల్లి, బుర్రకాయలగూడెం, పరశురాంపల్లి, బసవరాజు పల్లి, గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మైలారం ఎస్సీ కాలనీలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.300 లక్షలతో పీడబ్ల్యుడి రోడ్డు అయోధ్యపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గాంధీనగర్ లో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ వయా స్మశానవాటిక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లకు శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు, తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు.ఘనపురం మండలంలోని కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేవన్నపేట వద్ద మోటర్లు ప్రారంభించి రైతులను సాగునీరు అందించాలన్నారు. ఆదివారం పల్లా రాజేశ్వర్‌రెడ్డి సారథ్యంలో దేవన్నపేట పంపుహౌస్‌ను సందర్శించి పరశీలించారు. అనంతరం ఆయన జనగామలో మాట్లాడుతూ దేవాదుల కథ రాస్తే రామాయనం, వింటే మహాభారతం అంత ఉందన్నారు. తెలంగాణ ఉద్యమమంలో ఆనాడా చంద్రబాబునాయుడు హుటాహుటిన హెలిక్యాప్టర్‌లో వచ్చి పునాధి రాయి వేశాడన్నారు. 2004 నుండి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేవలం 40వేల ఎకరాలకు మాత్రమే నీరందించగా తెలంగాణ ఏర్పడి తరువాత కేసీఆర సారథ్యంలో అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం 5లక్షల 14వేలఎకరాలకు నీరందించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎంఎల్‌ఏ తాటికొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల నాంచారమ్మ జాతరపై సమీక్ష

**ప్రజాపక్షం/వెంకటాపూర్** :మండలంలోని రామంజపురం గ్రామపంచాయతీ పరిధిలో గల పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతరను ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు.ఆదివారం వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న శివలింగాలను పరిశీలించారు. అనంతరం నాంచారమ్మ దేవాలయంలో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ 800 సంవత్సరాల క్రితం నాంచారమ్మ పంచకూటాలయాన్ని రామంజపూర్ గ్రామ పరిధిలో పొలాల మధ్య గుడిని నిర్మించారు. ఆ గుడికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు, రైతులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఇప్పుడు ఆ గుడి అక్కడ నుండి తీసేసి శిల్పాలను ఎక్కడెక్కడ పడేశారని వెంటనే ఆశిల్పాలను తీసుకువచ్చి వెంటనే గుడిని నిర్మించి గుడి చుట్టూ కాంపౌండ్ వాల్, శాశ్వత రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .మా కుల ఆరాధ్య దైవమైన నాంచారమ్మ దేవాలయాన్ని ఆ ప్రాంతంలో ఎరుకల కులస్తులు అంగరంగ వైభవంగా 8 సంవత్సరాల నుండి జాతర నిర్వహిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనేటి రాజు కేతిరి రాజశేఖర్ ,ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కేతురి సుభాష్, అంగిడి ప్రశాంత్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మానుపాటి రమేష్, పాలకుర్తి శ్రీనివాస్, ములుగు జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్, కరీంనగర్ జిల్లా కూతాటి శ్రీనివాస్, మానుపాటి మల్లేష్, మంచిర్యాల జిల్లా దుగ్యాల బాబు, లోకిని రవి, చిట్యాల దుగ్యాల రమేష్, ప్రభాకర్ పాలకుర్తి పోషయ్య, రేగొండ మల్లయ్య పాల్గొన్నారు.

## పద్మశాలి సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** పద్మశాలి నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు అధ్యక్షులుగా సామల మోహన్ రావు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, గత 26 సంవత్సరాలుగా ములుగు సహకార పరపతి సంఘం సభ్యుల సహకారంతో దిగ్విజయంగా నడుస్తుందని అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగనది. దీనికి ఎన్నికల అధికారులుగా మార్త రమేష్ బాబు, ఎన్ చంద్రమౌళి సబ్బాని రవీందర్ పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సామల మోహన్ రావు కార్యదర్శిగా ఎన్.చంద్రమౌళి కోశాధికారిగా ఆడెపు రాజు ఉపాధ్యక్షులుగా పెండం బిక్షపతి, కోడూరు రవి, సహాయ కార్యదర్శిగా చుంచు రమేష్, సబ్బాని రవీందర్ సహకోశాధికారిగా కొండ యుగంధర్ డైరెక్టర్గా ఈర్సవడ్ల రాజమౌళి, అంకం సాంబయ్య, ఇంజపూరి వెంకట్, మామిడాల కోటయ్య, బంక మార్కండేయ గౌరవ సలహాదారులుగా కొండి సదానందం చేరాల రాజలింగం, గుర్రపు శ్రీధర్, ఇంజపురి నరసింహారావు ఆడిటర్లుగా మార్త రమేష్ బాబు ఆముదాల భాస్కర్, గౌరవ అధ్యక్షులుగా కందగట్ల సారయ్య ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా వీరిని ఎన్నుకోవడం జరిగినది. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సామల మోహన్ రావు మాట్లాడుతూ, సభ్యుల సహకారంతో ములుగు పరపతి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

## వేముల శంకర్‌కు డాక్టరేట్ అవార్డు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని మిరాకిల్ వాలంటరీ ఆర్గనైజషన్ ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఐటీ మాస్టర్ డైరెక్టర్ వేముల శంకర్‌కు డాక్టరేట్ ఆవార్డు వరించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటి, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్(యూఎస్‌ఏ) గౌరవ డాక్టరేట్‌ను అందించింది. జిల్లా కేంద్రంలో గత 11 సంవత్సరాలు ప్రతి సంవత్సరం 350400 యూనిట్ల రక్తాన్ని ఎంజీఎం ఆసుపత్రికి అందిస్తూ, వేలాది ప్రాణాలను రక్షిస్తున్నారు. అవయవదానం అవశ్యకతపై విద్యా సంస్థలలో అవగహణ కార్యక్రమాలు, ప్రచార యాత్రలు నిర్వహించారు. హరిత హారం కార్యక్రమాల్లో పాల్గొని 5వేల మొక్కలను నాటించి 8,900వేల మంది ఉచిత కంప్యూటర్ శిక్షణ, 4 వేల మందికి వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించారు. ఏప్రిల్ 17వ తేదిన హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక డాక్టరేట్ అవార్డును అందించనున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొని అందరు కృషి చేసిందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

## గోల్డెన్ జూబ్లీ వేడుకలు జరుపుకున్న పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని హైస్కూల్ లో 1975–76 విద్యా సంవత్సరం విద్యార్థులు 50 సంవత్సరాల అనంతరం ఆదివారం నెక్కొండ మండల కేంద్రం లోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాటి తీపి గుర్తులు నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఘటిక మల్లయ్య, అలాగే ప్రధానోపాధ్యాయులు కి.శే డింగిరి శ్రీనివాసాచారి, కుమారుడు శేష పవన్ కుమార్ ను అలాగే గురువర్యులు కి.శే కోడూరి రామదాసు కుమారుడు అశోక్ కుమార్ లను ఇతర గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, మనం చదువుకున్న పాఠశాలకు ఏదైనా గుర్తుండే సహాయం చేద్దాం అనుకున్నారు. వచ్చే సంవత్సరం వేడుకలలోపు ఏదో ఒక కార్యక్రమం పాఠశాలకు చేయాలని పూర్ణ విద్యార్థులు తీర్మానించుకున్నారు. 65 సంవత్సరాలు వయసులో దాదాపు ఈ కార్యక్రమానికి వేర్వేరు జిల్లాల నుండి 50 మంది పూర్వ విద్యార్థులు విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పొక్కుల కృష్ణమూర్తి, చింతకింద అశోక్, ఏం.సంజీవరెడ్డి, గరికపాటి కృష్ణారావు, కొళ రాములు, నల్ల రాములు, చల్లా రఘోతమ్ రెడ్డి, మదర్ హుషేన్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను నీరుగారుస్తున్న అధికారులు



**ప్రజాపక్షం/వాజేడు:** ఏజెన్సీలోని పేసా, 1/70 చట్టాలను తుంగలో తొక్కుతూ, మైనింగ్ శాఖ ఎడి,రెవెన్యూ అధికారులు అక్రమ అనుమతులు ఇస్తూ, ఏజెన్సీ లోని సహజసంపద(గ్రావెల్(మొరం)ను అమ్ముకుంటున్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం నుండి మండపాకకు తరలిస్తూ ప్రభుత్వ,పట్టా భూములలో గ్రావెల్ తీసుకునేందుకు, అధికారాన్ని అడ్డం పెట్టుకొని, ఏజెన్సీ సంపదను కొల్లగొడుతూ గుత్తేదారులకు తాకట్టు పెట్టుతూ వారి జేబులు నింపుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. అక్రమ మైనింగ్ ను అడ్డుకోవాల్సిన రెవెన్యూ శాఖ అధికారులు, మైనింగ్ శాఖ ఏడి నుండి అనుమతులు వచ్చాయనే పేరుతో తమకేమీ సంబంధం లేదని, గుత్తేదారులు ఎంతైనా అక్రమ మైనింగ్ కి పాల్పడవచ్చని, ఏం చేసుకున్న తమకు సంబంధం లేదని కళ్ళు లేని కబోదిలా వ్యవహరిస్తున్నారు. వీరి తీరుపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏజెన్సీలో అక్రమ అనుమతులు ఇస్తూ గుత్తేదరు కి రెవిన్యూ, మైనింగ్ అధికారులు కొమ్ముకాస్తూ, అక్రమానికి పాల్పడుతున్నారు. చట్టాలను నిరుగార్చే రెవిన్యూ మైనింగ్ అధికార్ల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్‌గా యాకయ్యగౌడ్





**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ ఉద్యమకారుల సంఘం జనగామ జిల్లా కన్వీనర్‌గా మండలంలోని చెన్నూరు గ్రామానికి చెం దిన మొలుగూరి యాకయ్యగౌడ్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ చీమ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన నలమాస రమేష్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం వారి సమస్యల పట్ల తమ వంతు కృషి చేస్తామని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. తమ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందగిరి రజనీకాంత్, జిల్లా, మండల, గ్రామ ఉద్యమకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శివాలయం అభివృద్ధికి చేయూత

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని నవాబుపేట గ్రామంలో పురాతన శివాలయం శిథిలావస్థకు చేరడంతో ఆశివాలయాన్ని కూల్చివేసి నూతన ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి కసిరెడ్డి బ్రదర్స్ కృష్ణారెడ్డి, రత్నాకర్ రెడ్డి ల పట్టుదలతో గ్రామస్తులనంతా ఏకం చేసి విరాళాలు సేకరిస్తూ శివాలయం అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో దాతలుగా వారి తండ్రి కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి స్మారకార్థం రూ1,50,516 రూపాయల విరాళం అందించి దేవాలయ అభివృద్ధికి ఆర్థిక చేయూతనిచ్చారు. గ్రామస్తులు ఆలయ అభివృద్ధికి చేయూతనందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకుడు రఘునందన్, గ్రామ ప్రముఖులు సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మందల రాఘవరెడ్డి, చెక్క నర్సయ్య, కొక్కుల సారంగం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం కొత్త మల్లూరు గ్రామానికి చెందిన పుణ్యం గోవర్ధన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాగా వారి కుటుంబ పరిస్థితి గురించి ఆ గ్రామవాసి మునిగేల నరేష్ ద్వారా విషయం తెలుసుకున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్టు చైర్మన్ ఏదు నూతుల ఈశ్వర్ చంద్ శర్మ, ట్రస్ట్ చైర్మన్ ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం 5 కేజీల నూనె నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సలహాదారులు జై భీమ్ రామ్మోహన్, ట్రస్టు సభ్యులు నన్నే బోయిన సాంబయ్య, మునిగేల నరేష్, సాంబులు, శ్రీనివాస్, సరిత పాల్గొన్నారు.

## ఎస్‌సి కార్పోరేషన్ ఛైర్మన్‌కు అభినందన



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ సెంటర్‌లో తెలంగాణ ఎస్‌సి కార్పోరేషన్ ఛైర్మన్ నార్లగిరి ప్రీతం పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఆదివారం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్ఎస్‌యుఐ నాయకునిగా మొదలైన ఆయన ప్రస్థానం రాష్ట్ర ఎస్‌సి ఛైర్మన్ స్థానానికి ఎదిగారన్నారు. మరెన్నో పదవులు పొందాలని కోరుతూ సంబరాలు చేసారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్, నాయకులు కాంతారావు, చిట్కూరీ అనిల్, రొడ్డ అజయ్, మాజీ సర్పంచు మాదుగుల కొంరయ్య, తిరుపతి, మాదుగుల చింటూ, మాదుగుల గోపి, మహిళ కాంగ్రెస్ నాయకులు సుహాసిని, అంబాల రాజ్ కుమార్; నితిన్, కిరణ్, భరత్, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.